మురిపింటి బాలకృష్ణకు
ఏయూ డాక్టరేట్



విశాఖపట్నం, జననేత న్యూస్: డా. వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల (స్వయంప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగంలో మురిపింటి బాలకృష్ణ పరిశోధక విద్యార్థి సీనియర్ లెక్చరర్ డా. గోపి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఏయూ డాక్టరేట్ లభించింది. ఐరన్ ఆక్సైడ్ నానోపార్టికల్స్‌ను వివిధ శాస్త్రీయ సాంకేతిక పద్ధతుల ద్వారా విశ్లేషించి, వాటి భౌతిక, రసాయన లక్షణాలను అధ్యయనం చేశారు. రసాయనిక పద్ధతులతో పోలిస్తే హరిత సంశ్లేషణ పద్ధతి పర్యావరణానికి అనుకూలమైనది. తక్కువ ఖర్చుతో కూడుకున్నది, సులభమైన ప్రక్రియగా ఆయన పరిశోధనలో వివరించారు. ఈ పరిశోధన ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ, నీటి శుద్ధి, నానో బయోటెక్నాలజీ రంగాల్లో ఐరన్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ ఉన్న ఉపయోగకరమైన అవకాశాలను వెల్లడించారు. ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన మురిపింటి బాలకృష్ణను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రోణంకి మంజుల, అధ్యాపకులు, పరిశోధకులు, సిబ్బంది అభినందించారు.